6. కర్తయైన క్రీస్తు – కరుణయు దేవుని – పరమపూర్ణ ప్రేమ – ప్రబలము గను = సురుచిరం బగు పరి – శుద్ధాత్మ నైకృత – కలుగుcగాక దంప – తుల కనిశము ॥జయ॥

– బేతాళ జాన్

## 560 దైవాశీర్వాదము

ప్రభు మార్గములయందె – భయభక్తి నిందు – శుభరీతి నడిచే – పురుషుండే ధన్యుండు ॥ప్రభు॥

1. అపుడు నీచే కష్టం – బారగించుదువు – ఎపుడు ధన్యుడవు నీ – కిలమేలౌ గాక ॥ప్రభు॥
2. నెలవు ప్రక్కలనున్న సఫలమౌ ద్రాక్షతీ – గెల పోలి నీ భార్య – ఫలమిచ్చును గాక ॥ప్రభు॥
3. పిల్లలిప్ప మొక్క – పెంపువలె నీదు – బల్లజుట్టుకొని శో – భిల్లుదురు గాక ॥ప్రభు॥
4. ప్రభున కిదిగో భీతి – పడువాడీరీతి – విభవంపు దయనొంది – వికసించునుగాక ॥ప్రభు॥
5. ప్రభు సీయోనునుండి – ప్రశస్త కృపను – ప్రబలంబుగా నిచ్చి – బ్రతికించునుగాక ॥ప్రభు॥
6. అరయ బ్రతికెడు రోజు – లన్నిట నీవు – యెరుషలేము క్షేమంబు – నెపుడు జూచెదవు ॥ప్రభు॥
7. నీదు పిల్లల పిల్లలు – నిజమిశ్రాయేలు – మీది క్షేమముజూచి – మోదమొందెదరు ॥ప్రభు॥
8. తండ్రి కుమార శుద్ధాత్మునకు – మహిమ – మెండై యుగయుగములం దుండుగా కామేన్ ॥ప్రభు॥

– బేతాళ జాన్





## 561 వివాహము

రా – సురటి (చాయ : కూడికొని యున్నాము) తా – త్రిపుట

కోరుకొని యున్నాము – యేసు ప్రభూ – కోరుకొని యున్నాము =[1]సార కల్యాణ గుణమణి – సన్నిధి నీ సన్నిధిని ॥కోరుకొని॥

1. [2]చారు వివాహో – త్సవము ఘనముగc జేయc – గోరి దర్శన మి – చ్చితివి గనుకc = గూరిమితో నిది – గో యీ పెండ్లికి మాకుc – గారపు చుట్టము – గా నిన్ను యేసూ ॥కోరుకొని॥
2. కరములు జోడించి – పరస్పర ప్రమాణ – [3]భరము మోపిషిన యీ దం–పతుల మీcద = వర కరుణైక్యతకు [4]భ – వదను గ్రహ కిరీట –ము రచించి [5]తద్బంధ – మును నీవే దీవింపc ॥కోరుకొని॥
3. చనువొప్ప వారు క్రై– స్తవ జాగరూకత – లను దమ తమ వంతు – లుభవించి = [6]మొనసి సంసార భర – మును జులకన పర్చు –కొను తదాత్మల [7]మే – ళన నీవు దయచేయc ॥కోరుకొని॥
4. ఘన విశ్వాస ప్రా –ర్థన కోరికలయందుc – దనర నొకరి కొకరు – దయc జూపుచు = నొనర కుటుంబంబు – నురువు నొదింపంగ మనసారc దత్సంత – తిని గాన దయచేయc ॥కోరుకొని॥

– విలియం డాసన్

## 562 మంగళము

రా – ఆనందభైరవి (చాయ : మంగళము క్రీస్తునకు) తా – కురురుఝంపె

కానాపురంబులోc గడు వింతగా నీరు – జానుగా ద్రాక్షరసమును జేసి = పానముగc బెండ్లిలో – బాగుగా నిచ్చిన – దీన రక్షక బెండ్లి – దీవించుమా॥కానా॥

1. రావయ్య పెండ్లికి – రయముగా నో యేసు – ఈవు లియ్యcగ వచ్చు – హితుని బోలి = కావు మీద్వంద్వమును – ఘనమైన కృపచేత – భావమాలిన్యంబుc – బాపి యిపుడు ॥కానా॥

---

[1]ఉత్తమమైన. [2]సౌందర్యము. [3]భారము. [4]నీదు. [5]దాని కట్టుట. [6]సిద్ధపడి. [7]ఐక్యపు.